www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 4 డిసెంబర్ 2025

5

తూర్పుగోదావరి

ఇన్‌స్ట్రక్టర్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమిస్తున్నట్లు డిఇఒ వాసుదేవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఈ నెల 8వ తేదీ నుంచి వచ్చే ఏడాది మే 7వ తేదీ వరకూ ఐదు నెలలపాటు తాత్కాలిక పద్ధతి పై అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమిస్తామన్నారు. జిల్లాలోని 11 మండలాల పరిధిలో ఎంపిక చేసిన పాఠశాలల్లో 25 పోస్టులు సబ్జెక్టు వారీగా మంజూరు అయ్యాయని తెలిపారు. అనపర్తి, బిక్కవోలు, రాజమహేంద్రవరం అర్బన్, రూరల్, ఉండ్రాజవరం, కొవ్వూరు, నిడదవోలు, సీతానగరం, రాజానగరం, కడియం మండలాల్లో ఈ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ఆయా పోస్టులకు అర్హత గల అభ్యర్థులు సంబంధిత ఎంఇఒలకు ఈ నెల 5వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

పంచ సూత్రాలతో వ్యవసాయం బలోపేతం

- నల్లజర్లలో 'రైతన్నా మీకోసం' సభలో సిఎం చంద్రబాబు
- అంతర పంటలు, వ్యసాయ స్టాల్స్ పరిశీలన



రైతన్నా మీకోసంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి, నల్లజర్ల

వ్యవసాయాన్ని మరింతగా బలోపేతం చేసేందుకు పంచసూత్రాలతో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో బుధవారం నిర్వహించిన రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. వ్యవసాయ యాక్షన్ ప్లాన్‌పై చర్చించారు. ప్రధాన పంటలు, అంతర పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి భద్రత విషయంలో రైతుల నుంచి సూచనలు, సలహాలు కోరారు.

అనంతరం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వ విధానాలతో రైతులందరూ ఇబ్బందులు పడ్డారన్నారు. వైసిపి హయాంలో రెవెన్యూలో జరిగిన అవకతవకలపై దృష్టిసారిస్తున్నామన్నారు. జగన్ చేసిన ల్యాండ్ గోల్‌మాల్‌ను సరి చేసేందుకే ఎక్కువ సమయం పెడుతున్నానని తెలిపారు. గత ప్రభుత్వం వైఖరితో రాష్ట్ర మొత్తం విధ్వంసానికి గురైందన్నారు. వ్యవస్థలను సరిచేస్తూనే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తల్లికి వందన, పింఛన్ల పెంపు, స్త్రీశక్తి వంటి పథకాలను ఉదహరించారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గోతులు లేకుండా చేస్తామన్నారు. విభజన, గత ప్రభుత్వ విధానాలతో ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువ అన్నట్టుగా రాష్ట్ర పరిస్థితి మారిందన్నారు. ఆకాశాన్ని తీసుకురమ్మంటే తీసుకురాలేము గానీ ప్రజలకు అవసరమైన అన్ని సేవలు సులభతరం చేస్తున్నామన్నారు. వృథాగా పోతున్న జలాలను వినియోగించుకునేలా నదుల అనుసంధానం కార్యక్రమం చేపట్టామన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమనే దానికి కట్టుబడి ఉన్నామన్నారు. విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో పెద్ద ఎత్తున పెట్టుబడులపై ఎంఒయులు చేసుకున్నామన్నారు. వేరే దేశాల్లో జరిగే పరిణామాల ప్రభావం ఇక్కడ రైతులపైనా పడుతుందన్నారు. ట్రంప్‌కు కోపం వచ్చింది... మన రొయ్యకు ఇబ్బందులు వచ్చాయన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటలు మార్చుకోవాల్సి ఉంటుందన్నారు. వేర్వేరు పంటల సాగువల్ల ధరలు పడిపోయే పరిస్థితి ఉండదన్నారు. అంతర పంటలపై దృష్టి సారించాలన్నారు. యూనివర్శిటీల్లో చేస్తోన్న పరిశోధనలు రైతులకు అందుబాటులోకి రావాలన్నారు. ప్రకృతి సేద్యంతో ఆరోగ్యకరమైన ఉత్పత్తులు వస్తాయన్నారు. రైతులు వినూత్నంగా ఆలోచించి సమస్యలకు పరిష్కారం వెతకాలన్నారు. అసలు సమస్యలే రాకుండా చూసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెంనాయుడు, కలెక్టర్ కీర్తి చేకూరి, గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకట్రాజు, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కొవ్వూరుకు వాహన ఫిట్‌నెస్ కేంద్రం కేటాయించండి

వాహన ఫిట్‌నెస్ కేంద్రాన్ని మళ్లీ కొవ్వూరుకే తరలించాలని నిడదవోలు నియోజకవర్గం ఆటో కార్మికులు చేసిన అభ్యర్థనను మంత్రి కందుల దుర్గేష్, తాడేపల్లిగూడెం ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. నల్లజర్ల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రికి మంత్రి దుర్గేష్ ఈ మేరకు వినతిపత్రాన్ని అందించారు. నిడదవోలు నియోజకవర్గంలో సుమారు 1700 ఆటోలు నడుస్తున్నాయన్నారు. గతంలో వాహన ఫిట్‌నెస్ కేంద్రం కొవ్వూరులో ఉండటంతో వీరికి చాలా సౌకర్యంగా ఉండేదన్నారు. ఈ కేంద్రాన్ని ఇటీవల రాజానగరం మండలం పరిధిలోని కలవచర్లకు తరలించారన్నారు. దీంతో దూరం పెరగడం వల్ల పాత ఆటోలకు వార్షిక ఫిట్‌నెస్, కొత్త ఆటోలకు రెండేళ్ల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు తీసుకోవడానికి ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఫిట్‌నెస్ కేంద్రాన్ని కొవ్వూరుకు మార్చాలని ముఖ్యమంత్రిని వారు కోరారు.

రైతన్నా మీకోసం సభకు హాజరైన రైతులు, టిడిపి నాయకులు

నూతన వరివంగడాల స్టాల్‌ను పరిశీలిస్తూ...

కొబ్బరి పీచుతో చేసిన వస్తువులను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటసుబ్బారావు

ప్రజాశక్తి - చాగల్లు

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింప చేయాలని ఎపి రైతు కౌలు రైతు సంఘం జిల్లా కన్వీనర్ గారపాటి వెంకటసుబ్బారావు డిమాండ్ చేశారు. బుధవారం కౌలు రైతు సంఘ సమావేశం స్థానిక పాటమ్మ గుడి వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ పంట సాగు ప్రారంభం అయినా యూరియా కొరత సమస్య తీరడం లేదన్నారు. రబీలో యూరియాను అందుబాటులో ఉంచుతామని ప్రజాప్రతినిధులు, అధికారులు చేస్తున్న ప్రకటనలు ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. యూరియా అడిగితే కాంప్లెక్స్‌కి సొసైటీలు ముడిపెడుతున్నాయని అన్నారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వాలని, ప్రభుత్వం పంటల బీమాను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవ కౌలు రైతులను గుర్తించి కౌలు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కౌలు రైతు నాయకులు కంకటాల బుద్ధుడు, రామనాథం మురళీ, పిడిమి పలమరాజు, కడారి ప్రభాకరావు, శ్రీరంగం రాము, వీరవల్లి లక్ష్మణరావు, కంకటాల గంగాధరరావు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై ఆందోళన వద్దు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

డిఎంహెచ్ఒ వెంకటేశ్వరరావు

స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల ప్రజలు ఆందోళన చెందవద్దని డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆ వ్యాధికి అవసరమైన చికిత్స అందుబాటులో ఉందని, ప్రజలు నిర్భయంగా ఉండవచ్చునని అన్నారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఆ వ్యాధికి సంబంధించిన కేసులు నమోదవుతున్నాయని, ఈ వ్యాధి సుత్సుగాముషి అనే కీటకం కుడితేనే సోకుతుందని తెలిపారు. ఈ కీటకం కుట్టిన చోట ఎర్రటి మచ్చ కనిపించడం జరుగుతుందన్నారు. పొలాలు, తోటలు, గుబురు చెట్లు ఉన్న ప్రదేశాలకు వెళ్లే వారికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అన్నారు. పొడవైన చేతులు గల షర్టులు, ప్యాంట్లు వేసుకోవడం, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించడం ద్వారా కీటకం బారిన పడకుండా ఉండవచ్చునని అన్నారు. జ్వరం లేదా అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పిహెచ్‌సి, సిహెచ్‌సి, ప్రభుత్వాసుపత్రిలో వైద్యులను సంప్రదించాలని సూచించారు.

సేంద్రియ వ్యవసాయంతో అధిక ఆదాయం

ప్రజాశక్తి - చాగల్లు

సేంద్రియ వ్యవసాయం రైతులకు అధిక ఆదాయాన్ని పొందవచ్చునని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు సూచించారు. బుధవారం స్థానిక ఆర్ఎస్‌కె వద్ద రైతన్నా మీకోసం' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని అన్నారు. సేంద్రియ వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. 90 శాతం రాయితీపై బిందు సేద్యానికి పరికరాలను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎఎంసి చైర్మన్ నాదెళ్ళ శ్రీరామ్‌చౌదరి, ఎఎంసి మాజీ చైర్మన్ ఆళ్ళ హరిబాబు, ఉనగట్ల, మార్కొండపాడు, కలవలపల్లి సొసైటీల చైర్మన్లు బొల్లిన నాగేంద్ర, మద్దిపాటి రాఘవులు, అబ్బూరి సీతా రామాంజనేయులు, జనసేన మండల అధ్యక్షులు ఉప్పులూరి చిరంజీవి, కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు బెతిన నారాయణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

పరస్పరం అండగా ఉండాలి

ప్రజాశక్తి - నల్లజర్ల

టిడిపి కార్యకర్తలంతా ఒకే కుటుంబంలో ఒకరికొకరు పరస్పరం అండగా ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నల్లజర్ల పర్యటనలో భాగంగా హెలీప్యాడ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక సాధారణ కార్యకర్త కొడుకు ఎంఎల్ఎ అయ్యాడంటే అది పార్టీ వల్లే సాధ్యమయిందన్నారు. పార్టీ పట్ల చూపించిన వినయ విధేయతలు, పట్టుదల, కృషిని గుర్తించి పార్టీ గుర్తింపు ఇచ్చిందన్నారు. అందుకు తగినట్లుగానే ఎంఎల్ఎ వెంకట్రాజు కష్టపడుతున్నారని అన్నారు. టిడిపికి ఉన్న నియమ నిబద్ధతలు ఇతర పార్టీలకు లేవన్నారు. ప్రస్తుత సర్వే గణాంకాల ప్రకారం గత ఎన్నికలతో పోలిస్తే ఓటింగ్ శాతం పెరిగిందని కార్యకర్తలకు తెలిపారు. ఇదే వరవడి కొనసాగించి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా అమలు చేయడంలో అన్ని పార్టీలకంటే టిడిపి ముందుందన్నారు. ప్రమాదాల్లో గాయపడిన, అనారోగ్యాల పాలై హాస్పిటల్‌లో చికిత్స పొందిన పేద కార్యకర్తలందరికీ సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆసుపత్రి ఖర్చులను అందజేస్తున్నామని తెలిపారు. పార్టీకి బలం కార్యకర్తలే ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటానని అన్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

ప్రపంచ వికలాంగుల దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. జిల్లాలోని విద్యా సంస్థలు, స్వచ్ఛంధ సంస్థల కార్యాలయాల్లో జరిగిన ఈ వేడుకలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, వికలాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

రాజమహేంద్రవరం సిటీ స్థానిక కోటిపల్లి బస్టాండ్ సమీపంలో ఉన్న జియోన్ అంధుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయ సేవాధికారిక సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంధులకు ఉపయోగపడే స్టిక్స్‌ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ఎటువంటి వివక్షత ఉండరాదన్నారు. ఎలాంటి సమస్య ఎదురైనా న్యాయ సేవాదికార సంస్థను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు, పారా లీగల్ వాలంర్లు పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమం ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంద ఎంప్లాయిస్ అసోసియేషన్ మహిళా సెక్రటరీ సీతబాయ్ పాల్గొని వికలాంగ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐడిబిఐ తణుకు శాఖ మేనేజర్ కానివిరి నాగేంద్ర, అసిస్టెంట్ మేనేజర్ కోలా శివశేఖర్, వికలాంగ కమిటీ కన్వీనర్ శ్రీరామమూర్తి, సోషల్ వర్క్ విభాగ అధ్యాపకురాలు రాణి, విద్యార్థులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** మండలంలోని మోర్త నెంబర్1 స్కూల్, భవిత స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ కాకర్ల నాని పాల్గొని మాట్లాడారు. వికలాంగులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్.సక్సేనా రాజు, డి.శారదా జ్యోత్స్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **నిడదవోలు** పట్టణంలోని ఎల్ఎల్ఆర్ హైస్కూల్‌లో జరిగిన వికలాంగ దినోత్సవ కార్యక్రమంలో పట్టణ ప్రజల సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వల రాంబాబు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. **తాళ్లపూడి** మండలంలోని వేగేశ్వరపురం గ్రామంలోని భవిత సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంఇఒలు బాలామణి, నెహ్రూజీ, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ గౌరీనాథ్, సంస్థ ఉపాధ్యాయులు రమేష్‌బాబు పాల్గొన్నారు. భవిత సెంటర్ నిర్వాహకురాలు విశాల ఆధ్వర్యంలో జరిగింది. **గోపాలపురం** స్థానిక భవిత కేంద్రం, పిహెచ్‌సిలో జరిగిన కార్యక్రమాల్లో ఎంఇఒలు జి.శ్రీనివాసరావు, ఎ.మహేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ రమణ, కవులూరు సునీత, కె.వీరభద్రం, అంబికా, శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కడియం** స్థానిక జడ్‌పి హైస్కూల్‌లో హెచ్‌ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెలుగుబంటి నాని పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోసిగంటి సత్యవతి, ఎంఇఒ మణికుమార్, చిరుకూరి ప్రభాకర్, భవిత ఉపాధ్యాయులు నాగిరెడ్డి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు. **దేవరపల్లి** మండలంలోని దుద్దుకూరు ఎంపిపి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఇఒ కెఆర్ఎస్‌వివి.అప్పారావు, డాక్టర్ కె.సుమంత్ పాల్గొన్నారు. **చాగల్లు** మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల టీచర్ శిరీష, మానవత ప్రెసిడెంట్ జుజ్జవరపు వెంకటకృష్ణ ప్రసాద్, సెక్రటరీ పి.సూరిబాబు, కోశాధికారి జుట్టా కష్ణమూర్తి, సలహాదారులు కరుటూరి సతీష్, మదర్ థెరిసా సేవా సమితి నిర్వాహకులు పోలిశెట్టి శ్రీనివాస్, హెచ్ఎం వాసవి పాల్గొన్నారు. టీచింగ్ ఎయిడ్స్ నిమిత్తం రూ.5 వేలు, అంగవైకల్యంతో బాధపడుతున్న ఇసుమర్తి మల్లేశ్వరరావుకు జిల్లా మానవత వైస్ ప్రెసిడెంట్ చంద్రయ్య, పోలవరం మానవత సభ్యులు సత్యనారాయణమూర్తి రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు, అలాగే స్థానిక జడ్‌పి హైస్కూల్లో జరిగిన వికలాంగుల దినోత్సవంలో హెచ్ఎం నాగపూర్ణిమ, ఉపాధ్యాయుడు ఆర్‌వి. ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ నందిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **పెరవలి** మండలంలోని కానూరులో ఉన్న భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఇఒలు బిబిఎస్.స్వరూప్, షేక్ సూర్జహాన్ పాల్గొన్నారు. భవిత సెంటర్ విద్యార్థులకు దాతలు అందజేసిన దుప్పట్లు, ప్లేట్లు, స్టీల్ బాక్సులు, పెన్సిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భావన, హెచ్ఎం ఉప్పే రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చాగల్లులో వికలాంగులకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

రాజమహేంద్రవరంలో కిట్లను అందిస్తున్న న్యాయమూర్తి కె.లక్ష్మీ

సమస్యలు పరిష్కరించాలని సువర్ణరాజు వినతి

ప్రజాశక్తి - నల్లజర్ల

నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు నాయుడును జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు కోరారు. నల్లజర్ల పర్యటనకు వచ్చిన సిఎంను ఆయన కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో తీసుకువచ్చిన రైతు భూహక్కు చట్టాన్ని రద్దు చేసినప్పటికీ ఆ చట్టం వలన నిర్వహించిన రీసర్వే ఫలితంగా ఇంకా ఇప్పటికీ రైతులు రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఇప్పటికీ చాలా గ్రామాల్లో దళితులు, వెనుకబడిన తరగతులకు సరైన స్మశాన వాటికలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే స్మశానవాటికలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

సిఎం చంద్రబాబుకు వినతిపత్రం ఇస్తున్న సువర్ణరాజు

పిహెచ్‌సికి కంప్యూటర్, ప్రింటర్ బహూకరణ

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

మండలంలోని సమిశ్రగూడెం పిహెచ్‌సికి తృప్తి చారిటబుల్ ట్రస్ట్ కంప్యూటర్, వాటర్ ఫిల్టర్, ప్రింటర్ బహుకరించింది. మంగళవారం ట్రస్ట్ చైర్మన్ వడ్లమూడి దేవదాసు ఆయా పరికరాలను పిహెచ్‌సి వైద్యాధికారి ఎం.శివాజీకి అందజేశారు. ఈ సందర్భంగా తృప్తి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వైద్యాధికారి కొనియాడారు. అనంతరం ట్రస్ట్ ఛైర్మన్ వడ్లమూడి దేవదాసు, డాక్టర్ వడ్లమూడి సుదర్శన్‌రాజులను వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనిధి, ఎంపిహెచ్ఇఒ సత్యం, హెల్త్ సూపర్‌వైజర్ అశోక్‌బాబు, హెల్త్ అసిస్టెంట్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

నేడు ఉండ్రాజవరం మండల సమావేశం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ వి.రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం 2 గంటలకు జరిగే సమావేశానికి మండల స్థాయి అధికారులు విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

సేంద్రియ సాగుపై అవగాహన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా బుధవారం పిడింగొయ్యి గ్రామంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గ్రామంలోని ఉన్నత పాఠశాలలో వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డివిఎస్ఎన్.మూర్తి మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో ప్రోగ్రామ్ ఆఫీసర్ హెచ్. శ్రీరామ్‌పవన్, పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్ఎం ఎం.నానాజీ, వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని 11 కె.వి మల్లవరం లోకల్ ఫీడర్ పరిధిలో కొత్త లైను నిమిత్తం గురువారము ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ జెపిబి.నటరాజన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కొత్తపల్లి, కామరాజుపేట, సూదికొండ, గంగంపాలెం, ఠాకూరుపాలెం, జగన్నాధపురం, మల్లవరం, భూపతిపాలెం, శివరామపట్నం, ఉమ్మెత్త గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కార్టూ'నిజం'



నేటి నుంచి కోట సత్తెమ్మ తిరునాళ్లు

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

మండలంలోని తిమ్మరాజుపాలెంలో ఉన్న కోట సత్తెమ్మ ఆలయం వద్ద గురువారం నుంచి ఈ నెల 8వ తేదీ వరకూ తిరునాళ్ల నిర్వహిస్తున్నట్లు దేవస్థానం వంశపారంపర్యకర్త దేవులపల్లి రవిశంకర్, దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ వి.హరిసూర్య ప్రకాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తేదీ ఉదయం దేవులపల్లి రవిశంకర్ దంపతులచే కలశ స్థాపనతో తిరునాళ్ల ప్రారంభమవుతాయని అన్నారు. ఐదు రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, 7వ తేదీ ఆదివారం అఖిలభారత తెలుగు సేవా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, న్యాయవాది జి.ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం నుంచి 101 మంది మహిళలచే చీర, సారె, కలశాలతో బోనం సమర్పణ, 8వ తేదీన వివిధ మేళాలతో గరగ ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరునాళ్లకు వచ్చే యాత్రికులకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అమ్మవారిని దర్శించుకునే వారి కోసం ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశామని తెలిపారు.

తిరునాళ్లకు సిద్ధమైన ఆలయం

దేవులపల్లి రవిశంకర్

లబ్ధిదారునికి సిఎంఆర్ఎఫ్ చెక్కును అందిస్తున్న ఎంఎల్ఎ ముప్పిడి

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - కొవ్వూరు

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదలైన చెక్కులను లబ్ధిదారులకు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు బుధవారం అందజేశారు. ఐ.పంగిడి గ్రామానికి చెందిన మనపాటి రమేష్‌కు రూ.41,084, ధర్మవరం గ్రామానికి చెందిన కొత్త వెంకటకృష్ణారావుకి రూ.50,000 చెక్కులను లబ్ధిదారుల ఇంటి వద్దే అందజేశారు. అలాగే స్థానిక టిడిపి కార్యాలయంలో అరికిరేవుల గ్రామానికి చెందిన అర్వ శివనారాయణకి మంజూరు అయిన రూ.35 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ మెంబర్స్ కంటమని రామకృష్ణ, బేతిన నారాయణ, గారపాటి వెంకటకృష్ణ, సూర్యపని చిన్ని, చింతపల్లి సతీష్, కొప్పాక విజయకుమార్, జొన్న బాలకృష్ణ, పేరుగు పోతురాజు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పట్టుకున్న వాహనంతో విజిలెన్స్ సిఐ, సివిల్ సప్లైస్ డిటి

5 టన్నుల పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని ఇర్రిపాక వద్ద బుధవారం విజిలెన్స్ అధికారులు 5 టన్నుల పిడిఎస్ రైస్‌ను పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దార్ జిఎంఎం.కృష్ణ వెల్లడించారు. పిడిఎస్ రైస్ వ్యాన్ ప్రత్తిపాడు నుంచి మామిడాడ వైపుకు వెళ్తుందని విజిలెన్స్ సిఐ టి.గోపాలకష్ణకు వచ్చిన సమాచారంతో ఆ వాహనాన్ని ఇర్రిపాక వద్ద నిలుపుదల చేసి పరిశీలించారన్నారు. ప్రభుత్వ చౌక దుకాణ బియ్యంగా నిర్ధారించడంతో బియ్యం యజమాని తేజ, వ్యాన్ ఓనర్ గనిశెట్టి రాజు, డ్రైవర్ కోరుకొండ అచ్చుతరావుపై 6 ఎ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. బియ్యాన్ని ఎంఎల్ స్టాక్ పాయింట్‌కు తరలించి, వాహనాన్ని సీజ్ చేసి పోలీసులకు అప్పగించినట్టు తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎఇ రెడ్ల శ్రీరామ్ పాల్గొన్నారు.

ఇన్‌స్టాగ్రామ్‌లో అసభ్య ఫొటోలపై కేసు

ప్రజాశక్తి -తాళ్లరేవు

ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేసి ఒక విద్యార్థిని వ్యక్తిగత ఫోటోలు పెట్టడంపై కోరంగి పోలీసులు కేసు నమోదు చేశారు. కోరంగి ఎస్ఐ. సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు కాకినాడలో నర్సింగ్ చదువుతున్న విద్యార్థిని వ్యక్తిగత ఫోటోలను ఒక గుర్తు తెలియని వ్యక్తి ఇంస్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేసి అందులో పోస్ట్ చేశాడు. స్నేహితుల ద్వారా తెలుసుకున్న విద్యార్థిని ఇన్స్టాగ్రామ్ అకౌంట్‌లో వివరాలు ఆరా తీయగా పాత కోరంగికి చెందిన భార్యాభర్తలు ఆమె వ్యక్తిగత విషయాలు తెలిపారని ఆ వ్యక్తి తెలిపాడు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సత్యనారాయణ విలేకరులకు తెలిపారు.

అన్ని దానాల్లో అన్నదానం మిన్న

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

అన్ని దానాల్లో అన్నదానం మిన్న అని ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్, వైసిపి నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. ధర్మవరంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమానికి రూ.15 వేలను బుధవారం ఆయన ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నాని పల్లి చంటి, జువ్వల దొరబాబు, జువ్వల సత్యనారాయణ, బొల్లు నాగేశ్వరరావు, ముచ్చర్ల దాసు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న సంఘం సభ్యులు

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక బంగారమ్మ గుడి వీధిలో ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన తులసి సత్యనారాయణ కుటుంబాన్ని బుధవారం రజక కార్పొరేషన్ చైర్మన్ ఎవిడి మెంటారావు, స్థానిక సీతారామ రజక సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు దేవరకొండ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారు టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రాజా సూరిబాబు రాజును కలిసి బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం, ఇల్లు నిర్మాణానికి సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి దేవరకొండ సుధాకర్, గౌరవాధ్యక్షుడు వీరేశ్వరపు ఏసుబాబు, వైస్ ప్రెసిడెంట్ కాకినాడ లోవరాజు, పల్లంకుర్తి నాగమణి, గాయత్రీ దేవి, శ్రీను, వెంపటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ న్యాయవాదిగా దేవి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా అవసరాల దేవి నియమితులయ్యారు. ఈ మేరకు కౌన్సిల్ సభ్యులు దేవి నియామకాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆమె స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా మూడేళ్లు సేవలందిస్తారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా దేవిని చైర్‌పర్సన్ ఆలమండ సత్యవతి, వైస్ చైర్‌పర్సన్ శిడగం త్రివేణి, మసిరపు బుజ్జి, అధికార, విపక్ష కౌన్సిలర్లు, సిబ్బంది అభినందించారు.

ఆక్రమణలను తొలగిస్తున్న ప్రభుత్వ సిబ్బంది

కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలం స్వాధీనం

ప్రజాశక్తి-కాకినాడ

కబ్జాకు గురైన గ్రీన్ బెల్ట్ స్థలాన్ని కాకినాడ నగరపాలక సంస్థ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ ఎన్‌వివి.సత్యనారాయణ ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ డిసిపి కె.కృష్ణారావు ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొమ్మిదో వార్డులోని పల్లంరాజు నగర్‌లో కబ్జాకి గురైన 1000 గజాల ప్రభుత్వ గ్రీన్ బెల్ట్ స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలని తొలగించి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.4 కోట్లు ఉంటుందని అంచనా. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

అధికారులతో మాట్లాడుతున్న మల్లాడి కృష్ణారావు

వరద రక్షణ గోడకు అనుమతి కోసం విజ్ఞప్తి

ప్రజాశక్తి - యానాం

రూ.199 కోట్ల వ్యయంతో వరద రక్షణ గోడ నిర్మాణం కోసం అనుమతి కోరుతూ పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో పుదుచ్చేరి ప్రజా పనులశాఖ కార్యదర్శి ఎ.ముత్తమ్మ, చీఫ్ ఇంజినీర్ వీరసెల్వం, యానాం ప్రజాపనులశాఖ ఎఇ కె.జ్యోతిరాజు, విశ్రాంత ఇఇ పితాని వీరనాగ భాస్కరరావు కేంద్ర జలశక్తి అధికారులతో అత్యంత కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాడి మాట్లాడుతూ గోదావరి వరద రక్షణగోడ నిర్మాణ ప్రాజెక్టుపై 60 రోజుల్లో ప్రతిపాదనలతో సమగ్ర నివేదిక ఇవ్వాలని కేంద్ర జలశక్తి కార్యదర్శి వి.ఎల్.కాంతారావు కోరినట్లు తెలిపారు. ప్రతిపాదనలను కేంద్ర జల శక్తి శాఖ సహాయ సహకారాలతో 2026 జనవరి 31 లోపు ప్రాజెక్టు ప్రతిపాదనలు తయారుచేసి కేంద్ర అనుమతులు తీసుకుని పనులు ప్రారంభించాలని కేంద్ర జల శక్తి అధికార బందం ఆదేశించిందన్నారు. ఈ సమావేశంలో న్యూఢిల్లీకి చెందిన సాంకేతిక నిపుణుల బందం సభ్యులు ఆనుపమ ప్రసాద్, శరత్ చంద్ర, ప్రకాష్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి, ప్రభుత్వ ఆసుపత్రి డిడి రవిశంకర్, ఎస్‌పి వరదరాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. అనంతరం వికలాంగులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సూరంపూడి రాజేంద్ర, ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ మానసిక వికలాంగుల పాఠశాల ఇన్‌ఛార్జి కె.శ్రీనివాస్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన

ప్రజాశక్తి - యానాం

స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఎస్‌పి వరదరాజన్ అధ్యక్షతన ఎంవిఐ అరుల్జగన్ యానాం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అరుల్జగన్ మాట్లాడుతూ వాహనాలను నడిపే ఆటో డ్రైవర్లు మద్యం సేవించరాదని, సెల్ ఫోన్‌తో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. ప్రతి వాహనాలకు రికార్డులు సక్రమంగా ఉండాలని, బీమాబ విధిగా చేయించాలని, ఆటోల్లో పరిమితికి మించి ప్రయానికులను ఎక్కించరాదని, నూతన మోటార్ వెహికల్ ఆక్ట్ రూల్స్ ప్రకారం విధులు సక్రమంగా పాటించాలని, ఆటో డ్రైవర్స్ యూనిఫారం ధరించాలని తదితర అంశాలపై డ్రైవర్లకు సూచించారు. ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు ఆటో డ్రైవర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్ పరిశీలన

ప్రజాశక్తి - యానాం

స్థానిక రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో 2వ రోజు విద్యార్థులు నిర్వహించిన రీజనల్ సైన్స్ ఎగ్జిబిషన్‌ను యానాం ఎస్‌పి వరదరాజన్ బుధవారం పరిశీలించారు. ఎస్‌పి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన వివిధ అంశాలు అద్భుతంగా ఉన్నాయని, భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, పరిశోధకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ ప్రదర్శనలు గురువారంతో ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నూకరాజు, ఎడిపిసి కమిడి ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

పలువురికి జెడ్‌పిటిసి సాగర్ చేయూత

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలోని పలువురిని జెడ్‌పిటిసి సభ్యుడు దొమ్మేటి సామ్యూల్ సాగర్ పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల లివర్ వ్యాధితో బాధ పడుతూ శస్త్ర చికిత్స చేయించుకుని కోలుకుంటున్న కుడుపూడి రామును పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. అదే గ్రామానికి చెందిన వి.ఈశ్వరరావు, వాసంసెట్టి అర్జునరావును పరామర్శించి నగదు, బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెట్ల సూర్యనారాయణ రాజు, రెడ్డి నాగు, పేర్ని ఆదినారాయణమూర్తి, చలపతి మణికంఠ, డేవిడ్ పాల్గొన్నారు.

నేడు డిడిఒ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రామారావుపేటలోని పాత పెద్దాపురం సమితి ఆఫీసు కార్యాలయంలో పునర్నిర్మాణ పనులు పూర్తయిన డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాన్ని గురువారం ప్రారంభిస్తున్నట్టు డిడిఒ ఎం.శ్యామల తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ఈ కార్యాలయం ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్, మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొంటారన్నారు.

ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండల పరిధిలో ఇంటి పన్ను వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్టు ఎంపిడిఒ ఎన్.సెలెట్ రాజు తెలిపారు. బుధవారం మండలంలోని ఎకె.మల్లవరంలో ఇంటి పన్ను వసూళ్లలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామంలోని అభివృద్ధి పనులకు ఇంటి పనులు తప్పనిసరిగా చెల్లించాలని, తద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పి.సాగర్ కుమార్, డిటి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి జి.గీతా భార్గవి పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూళ్ల డ్రైవ్‌లో పాల్గొన్న సెలెట్ రాజు

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణ ప్రధాన రహదారిని ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని సిఐ జి.శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎస్ఐ వి.మణి కుమార్, సిబ్బందితో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. చర్చి సెంటర్ నుంచి కోటగుమ్మం సెంటర్ మీదుగా బంగారమ్మ రావిచెట్టు సెంటర్ వరకూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వీధి వ్యాపారులు, దుకాణాల ఆక్రమణలను తొలగించారు. విక్రేతలకు, దుకాణ యజమానులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. రహదారిని ఆక్రమించి వ్యాపారాలు సాగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

డిప్యూటీ ఎంపిడిఒగా నారాయణరావు

ప్రజాశక్తి- సామర్లకోట

మండలంలో రెండో డిప్యూటీ ఎంపిడిఒగా కెవిఎం.నారాయణ రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను సామర్లకోట డిప్యూటీ ఎంపిడిఒ మల్లాడి భైరవమూర్తి, కార్యాలయ ఎఒ సతీష్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది అభినందించారు.

ఆదర్శ గ్రామాల తయారీకి ఐదేళ్ల ప్రణాళిక

ప్రజాశక్తి - సామర్లకోట

జిల్లాలో ఉన్న అన్ని గ్రామాలనూ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గాను రానున్న ఐదేళ్లలో చేపట్టే ప్రత్యేక కార్యక్రమాలపై ప్రణాళికలను రూపొందించేందుకు టిఒటిలు కృషి చేయాలని డిఆర్‌డిఎ పీడీ డి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీలో భాగంగా టిటిడిసి శిక్షణ కేంద్రంలో జిల్లా పరిధిలోని ఎపిఎంలు, ఎంఎస్‌ఒబిలు, సిసిలకు గ్రామాభివృద్ధి ప్రణాళికల తయారీపై విజన్ బిల్డింగ్‌పై టిఒటి శిక్షణ తరగతులను పీడీ శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆదర్శ గ్రామాల తయారీలో భాగంగా ప్రజలందరికీ విద్య అందించేలా చర్యలు, ప్రజల ఆరోగ్యం, జీవనోపాధి, వ్యవసాయం వంటి ఇతర అంశాలపై గ్రామాలు అభివృద్ధిని సాధించే విధంగా ప్రస్తుత శిక్షణ పొందుతున్న టిఒటిలు గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాలకు, మండల సమాఖ్యలకు శిక్షణను ఇవ్వాలని కోరారు. ఎక్కడ ఏ అవసరం ఉన్నా దానిని పరిష్కరించే దిశగా ఉత్తమమైన ప్రణాళికలను రూపొందించాలని తెలిపారు. సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐబి డిపిఎం టి.భరత్ అశోక్, ఐబి ఎపిఎం, ఐదు మండలాల పరిధిలోని టిఆర్‌డిఎ అకౌంటెంట్లు, సిసిలు, ఎపిఎంలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Maddila Mariyamma, W/o. Venkateswara Rao, residing of D.No. 5-123, Ramachandrapuram Village, Seethanagaram Mandal, East Godavari District, I have changed my name from MADDIVI MARIYAMMA (Old Name) to MADDILA MARIYAMMA (New Name) hence after called as MADDILA MARIYAMMA for all purposes.

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు : పెద్దాపురం
O.S.No.22/2008, E.P.No.40/2019, E.A.1/2020, E.A.135/2023

Between:
కిలారి ముఖర్జీ (died), వగైరా ...పిటీషనర్లు / డిక్రీహోల్డర్స్
మరియు
1. పసుమర్తి వీరవెంకట రమేష్‌బాబు (died), వగైరాలు ...రెస్పాండెంట్లు / జడ్జిమెంట్ డెట్టార్లు / ప్రపోజ్డ్ వారసులు
R_3 : పసుమర్తి సునీత, W/o. లేటు సతీష్‌బాబు, గృహిణి,డోర్.నెం1-11, గండేపల్లి, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.
R_4 : పసుమర్తి వీరవెంకట శశాంక్, S/o. లేటు సతీష్‌బాబు, వయస్సు 15 సం॥లు, స్టూడెంట్, గండేపల్లి, R4 మైనర్ అయినందున R3 తల్లి నేచరల్ గార్డియన్, పసుమర్తి సునీత, W/o. లేటు సతీష్‌బాబు, డోర్.నెం. 1-11, గండేపల్లి, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.

పైన తెలిపిన ఎగ్జిక్యుటివ్ పిటీషన్ E.A.No.135/2023 లో మీరు R3 మరియు R4 అయ్యివున్నారు. శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై పిటీషన్ **ది.17-12-2025** తేదీన వాయిదా అయ్యివున్నది. కావున పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10.30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పైన తెలిపిన పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడుననియు ఇందుమూలముగా తెలియపరచడమైనది.

|| By Court Order ||
కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
O.S.No.88/2025 I.A.No.603/2025

Between:-
Dangeti Srinivasa Rao ...**Plaintiff**
And
Satyam Srinivas S/o. Satyam Satyanarayana, Hindu, Age.52 years, Resident of D.No.4-59/1, Pathuri Street, Diwancheravu, Rajahmundry JCJ. ...**Defendant**

పై నంబరు దావాలో డిఫెండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు.కావున **ది.03-12-2025 సం॥రం** తేదీ **ఉదయం10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
B.S.శ్రీనివాస్
రాజమండ్రి అడ్వకేట్
ది.25-11-2025 రాజమండ్రి

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, ANAPARTHI
O.S.No.37/2025

Between:-
Canara Bank,(Previously Syndicate Bank) Anaparthi Branch, Anaparthi Rep by it Branch Manager & its Authorized Officer ...**Plaintiff**
And
Patri Thaneswara Rao and Other's ...**Defendants**

D1. Patri Thaneswara Rao, S/o. Chinna Rao, Business, D.No. 8-221, Mallayyapeta,Katheru-533105, Kakinada District.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.19-12-2025సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వేగుళ్ళ వెంకట రమణ మూర్తి
అడ్వకేట్, కాకినాడ
సెల్.9866033899

అన్నదానంలో పాల్గొన్న గర్భిణులు

ఆసుపత్రిలో గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ పరీక్షలు, వైద్య సేవల నిమిత్తం వచ్చిన గర్భిణులకు మన పెద్దాపురం ఫేస్బుక్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫేస్బుక్ అడ్మిన్ పెద్దిరెడ్డి నరేష్ మాట్లాడుతూ మాతత్వం కార్యక్రమంలో భాగంగా దాతల సహాయ సహకారాలతో ఈ అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. లూథరన్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు కోన వెంకటరావు, ఆదిరెడ్డి శ్రీను, తోరం సురేష్, కూనపురెడ్డి చక్రరావు, మాగంటి మునీశ్వరరావు, అల్లు నరసింహమూర్తి సహకారంతో 150 మంది గర్భిణులకు 15 రకాల పౌష్టికాహార వంటకాలతో అన్నదానం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో మన పెద్దాపురం ఫేస్‌బుక్ బృంద సభ్యులు సహాయ సహకారాలు అందించారన్నారు.

మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
O.S.No.8/2024

Between :
Sidda Latchannadora ...Plaintiff
మరియు
Sidda Ramadevi and Others ...Defendants

To ప్రతివాది నెం.:11
కోన గంగాఈశ్వర్, S/o. సూర్యనారాయణ, హిందూ, వయసు 38 సం॥లు, వ్యవసాయం, గవర్నమెంట్ ఎలిమెంట్రీ స్కూల్ దగ్గర, కొమ్మనా పల్లి గ్రామం, తొండంగి మండలం, కాకినాడ జిల్లా, తుని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధి.

వాది గారు మీ మీద దాఖలు చేసుకున్న పై నెంబరు గల దావాలో మీరు 11వ ప్రతివాది అయి ఉన్నారు. మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయున్నందున పై కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియచేయునది ఏమనగా పై నంబరు గల దావా **ది. 19-12-2025 వ తేదీన** వాయిదా అయి వున్నది. కావున ఆ రోజు **ఉదయం గం. 10.30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావాలో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉంటే తెలియజేయవలెను. లేనిచో పై దావా మీకు పరోక్షమున తీర్మానించబడును.

(ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు)
పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.02-12-2025 పిఠాపురం. సెల్: 9848006149

NOTICE
IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI
Civil Revision Petition
CRP No. 1963 of 2022 in I.A.No.193/2021 in I.A.No.661 of 2017 in O.S.No.40/2017
(ON THE FILE OF IX ADDITIONAL DISTRICT JUDGE COURT, WEST GODAVARI DISTRICT AT KOVVUR)

Between:-
Bommareddi Veera Sudheer Reddy S/o Guneswara Rao @Guneswara Reddy, Aged about 43 years, Cultivation, R/o D.No.3-114, Main Road, Gopalapuram Village, Goppalapuram Mandal, West Godavari District ...**Petitioner/ Petitioner in I.A.No.193/2021 in I.A.No.661/2017 in O.S.No.40/2017**
And
Nallamilli Subba Reddy S/o Late Venkata Reddy, Aged about 44 years, Business in Construction Work, R/o Lorven Heights, Flat No.502, Gopal Nagar Puntha Road, Narayanapuram, Rajama hendravaram, East Godavari District ...**Respondent/ Respondent I.A.No.193/2021 in I.A.No.661/2017 in O.S.No.40/2017**

It is hereby informed that in the above-mentioned Civil Revision Petition, on dt. 01.12.2025, the Hon'ble High Court of Andhra Pradesh ordered notice against the Respondent herein for Hearing on **dt. 15.12.2025.** Hence on dt. **15.12.2025,** either yourself or the Counsel engaged by you shall appear before the Hon'ble Court at **10:30 A.M.,** failing which you will be set exparte.

ILAPAKURTI CHANDRA SEKHAR
ADVOCATE,Mangalagiri,
Guntur District-522503

నోటీసు
ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము, అమరావతి సివిల్ రివిజన్ పిటిషన్
CRP.No.1963/2022 I.A.No.193/2021 in I.A.No.661/2017 in O.S.No.40/2017
(9వ అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టు, పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరులో నమోదైనది)

Between:-
బొమ్మారెడ్డి వీర సుధీర్ రెడ్డి తండ్రి గుణేశ్వరరావు @ గుణేశ్వర రెడ్డి, వయసు 43సం॥లు, వ్యవసాయరం, డోర్‌నెం. 3-114, మున్సిపల్‌రోడ్, గోపాలపురం గ్రామం, గోపాలపురం మండలం, పశ్చిమగోదావరిజిల్లా. ...**పిటిషనర్/పిటిషనర్ I.A.No.193/2021 in I.A.No.661/2017 in O.S.No.40/2017**
మరియు
నల్లమిల్లి సుబ్బా రెడ్డి తండ్రి (లేటు) వెంకట రెడ్డి, వయసు 44సం॥లు, రియల్‌ఎస్టేట్ బిజినెస్, లార్వెన్ హైట్స్, ప్లాట్ నెం.502, గోపాలనగర్ పుంతరోడ్, నారాయణపురం, రాజమండ్రి, తూర్పుగోదావరిజిల్లా.
...**రెస్పాండెంట్/రెస్పాండెంట్ I.A.No.193/2021 in I.A.No.661/2017 in O.S.No.40/2017**

పైన పేర్కొన్న పిటిషన్ పై తేదీ.01-12-2025న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రెస్పాండెంట్‌కు నోటీసు జారీ చేయటం జరిగింది. కేసు వింటున్న తేదీ **15-12-2025** గా నిర్ణయించబడింది. అందువల్ల **15-12-2025**న మీరు లేదా మీరు నియమించిన వకీలు గౌరవనీయ హైకోర్టు ముందు ఉదయం **10.30 ని॥లకు** హాజరు కావాలి. హాజరు కాక పోతే మీపై ఎక్స్‌పార్టీ ఉత్తర్వులు జారీ చేయబడును.

ఇలపకుర్తి చంద్రశేఖర్
అడ్వకేట్, మంగళగిరి
గుంటూరు జిల్లా-522503

వైసిపి అధికారంలోకి రావడం ఖాయం



లేఖ విడుదల చేస్తున్న ముద్రగడ గిరిబాబు

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. తన నివాసంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా నియమితులై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మీడియాకు నాలుగు పేజీల లేఖ రూపంలో ఏడాది కాలంలో తన రాజకీయ ప్రస్థానంపై కొన్ని విషయాలు ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లామని గ్రామాల్లో అన్ని విభాగాల నుంచి పూర్తిస్థాయిలో కమిటీలు వేసామని తెలిపారు. నియోజకవర్గంలో వైసిపి పార్టీ ఆదరణ ఎక్కడా కోల్పోకుండా పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు సహకరించారన్నారు. తన తండ్రి ముద్రగడ పద్మనాభం చదువుతోపాటు, సంస్కారం ప్రజలకు ఎటువంటి సేవలు అందించాలి ప్రజలతో ఎలా ఉండాలో నేర్పించారనితెలిపారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని, ఇప్పటికే ప్రతి గ్రామంలో పర్యటించానని, త్వరలోనే ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE, KAKINADA
E.P.No.30/2024 in O.S.No.91/2018

Between:-
Pakalapati Venkata SeethaRama Chandra Subba Raju and another ...**DHrs/Plaintiffs**
And
Kakarlapudi Chakradhara Raju & another ...**JDrs/Defendants**
To.
JDr1. Kakarlapudi Chakradhara Raju S/o. SatyanarayanaRaju, D.No.70-2-122, R/o. Ramanayya peta, Kakinada.
JDr2. Kakarlapudi Meenakshi, W/o.Chakra dhara Raju , House Wife, D.No.70-2-122, R/o. Ramanayya peta, Kakinada.

పై నెంబరు అమలు గ్రంథములో 1వ మరియు 2వJDrs అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారాUnder Order 21Rule 64 &66 Sale Noticeలు ఎన్నిసార్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.15-12-2025 సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై అమలు గ్రంథముమీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.Tatam Raju
G.Arjuna Babu
G.Srinivasa Rao
అడ్వకేట్స్, కాకినాడ
సెల్.9246692669

IN THE COURT OF THE 5th ADDL. CIVIL JUDGE JUNIOR DIVISION:KAKINADA.
O.S.1119/2024

Between:-
Palepu Perraju ...**Plaintiff**
And
Kola Dhana Raju and another ...**Defendants**
2nd Defendant
Oleti Siva Parvathi D/o Kola Bhaskara Rao Door No: 6-2, Meesala Chinnayya Peta, Elementary School Street, Turangi. Kakinada rural mandal.

In the above matter the 2"Defendant is evading to receive the suit summons from the Hon'ble court. The Hon'ble court was pleased to post the matter to **30-12-2025 at10.30.A.M.** to appearance before the Hon'ble court, and if she failed to appear before the Hon'ble Court either in person or through her council **on 30-12-2025 at10.30.** a.m. the Hon'ble Court will decide the matter in his absence.

(By order)
Be pleased to consider
G.V.R. SARMA.
Advocate,D.No.8-14-22,
Kakinada, Gandhi Nagar,
Cell: 9440118123.

మహారాజశ్రీ కాకినాడ 3వ అడిషినల్ జిల్లా జడ్జి వారికోర్టులో
A.S.S.R.No. 998/2018, IA.No.1627/2025 in IA.No.824/2018

Between:-
నక్కా వీరన్న ...**పిటిషనరు/అప్పిలెంటు**
మరియు
చవ్వాకుల గోవిందు(died) మరియు 25 అదర్స్ ...**రెస్పాండెంట్లు**

21. చవ్వాకుల సత్తిరాజు తండ్రి సుందరరావు, వ్యవసాయం, డోరునెం. 1-69, రేవూరు, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జె.సి.జె
22. సానా గంగాభవాని భర్త సుబ్రహ్మణ్యం, డోరునెం.1-69, రేవూరు, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జె.సి.జె
23. తిరుమల శెట్టి సీత భర్త వీరబాబు C/o.చవ్వాకుల శ్రీనివాసులు,డోరునెం. 1-69, రేవూరు, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జె.సి.జె
25. భోగిరెడ్డి గనికమ్మ భర్త రాజా, C/o.చవ్వాకుల శ్రీనివాసులు,డోరునెం. 1-69, రేవూరు, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జె.సి.జె
26. పెమ్మనబోయిడి కాశమ్మ భర్త మల్లేశ్వర రావు, C/o.చవ్వాకుల శ్రీనివాసులు, డోరునెం. 1-69, రేవూరు, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జె.సి.జె
...21,22,23,25,26 రెస్పాండెంట్స్

పై నెంబరు Set aside abatement పిటిషన్‌లో 21,22,23,25,26 రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను అవి తీసుకొనక కోర్టు ప్రొసిడింగ్స్ తెల్సికూడా బుద్ధి పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున మీరు కోర్టులో **ది.10-12-2025** తేది ఉదయం **గం॥10.30ని॥లకు** హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిఎడల పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(By Court Order)
B.G.K.Law Chambers
భొగ్గవరపు గోకుల కృష్ణ
అడ్వకేట్, కాకినాడ
సెల్.7013694211

ప్రకటన

నాక్లయింట్ రాజమహేంద్రవరం, వెంకటేశ్వరనగర్ డోర్‌నెం.82-17-12/5, ప్లాట్ నెం.106,"ఎ"బ్లాక్ కాపురస్తుడు లేటు ఇమ్మంది బుల్లబ్బాయి గారి కుమార్డు ఇమ్మంది సత్యనారాయణ గారిచ్చిన సంజాయిషీపై ఈ ప్రకటన జారీచేయడమైనది. ది.22-03-2003 సం॥ము తేదీన రిజిష్టర్డు దస్తావేజు నెం.1157/2003 రిజిష్టర్డు SRO రాజానగరం డిటిపి లేఅవుట్ ప్లాట్ నెం.76, శ్రీ రాజరాజేశ్వరి గార్డెన్స్-2 డీలక్స్ ప్లాట్స్ రి.స.నెం.115/1, వెంకటాపురం, రాజానగరం(మం) కోగంటి విజయభారతి భర్త కోగంటి విశ్వేశ్వరరావు, జగ్గయ్యపేట కాపురస్తురాలి పేరుతో రిజిష్టర్డు అయిన దానిని కొనుగోలు చేయుచున్నారు. ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలోగా నాకుగాని, నాక్లయింటుకు గాని తెలియచేయండి తదుపరి క్లయిమ్‌లు, ఆక్షేపణలు చెల్లనేరవు

నాక్లయింటు సెల్‌నెం.7386598499
అల్లంకి రఘురామ్
అడ్వకేట్/నోటరీ
పెద్దవీధి,జాంపేట, రాజమహేంద్రవరం-3
సెల్.9247465589

పత్రికా ప్రకటన

కీ॥శే॥లు మోటూరి లక్ష్మీ తాయారమ్మ (లేటు)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం, మెయిన్ రోడ్,D.No:3-13 కాపురస్తులు మోటూరి వీరాంజనేయులు,S/o తాతయ్య నాయుడు ఇచ్చిన పత్రికా ప్రకటన.

నా తల్లి **మోటూరి లక్ష్మీ తాయారమ్మ** గారు ఉప్పలగుప్తం గ్రామంలో మా ఇంటి వద్ద **23-12-2023 సం.రం.లో** మరణించారు.వీరి మరణం ఉప్పలగుప్తం గ్రామ పంచాయతీ నందు నమోదు కాలేదు.ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు.మోటూరి వీరాంజనేయులు
S/o,తాతయ్య నాయుడు, D.No:3-13,
ఉప్పలగుప్తం గ్రామం, ఉప్పలగుప్తం మండలం.
సెల్.నెం.91826 95945

IN THE HONOURABLE COURT OF THE 3rd ADDL DISTRICT JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT SRIKAKULAM.(FAMILY COURT)
M.V.O.P. No: 215/2022

Between:-
Uppada Narisinga Rao ----Petitioner
And:-
Dasari Sekhar & Others ----Respondents

To,
R-1: Dasari Sekhar, S/o Suryarao, aged about 46 years, Kapu by caste, Driver of crime vehicle i.e., Tourist Bus No.AP-27Y-7211, resident of Door No.62-5-37, Nunna Guppalavari Street, Jayaramaraopeta, Kakinada Town, East Godavari District.

Please take notice that the above matter stands posted on **10-12-2025** for your appearance before the court, therefore you are hereby directed to appear before the Honorable court on **10-12-2025 at 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

K. SRINIVASA RAO
U. TIRUMALA RAO
ADVOCATES, SRIKAKULAM,

దావా సమను
మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) భీమవరం వారి కోర్టులో
O.S.No.91/2025

Between:
వాది : దావాల ముసలయ్య
మరియు
ప్రతివాది : బళ్ళా ఫిన్ని ప్రదీప్
బళ్ళా ఫిన్ని ప్రదీప్, తండ్రి: బళ్ళా రాజా విజయప్రసాద్, వయస్సు 41 సం॥లు, నివాసం : సఖినేటిపల్లి గ్రామం, సఖినేటిపల్లి మండలం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. ...ప్రతివాది

పై నెంబర్ దావాలో శ్రీకోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించిననూ అవి అందుకొనిక ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయు చున్నందున మీ హాజరు నిమిత్తం శ్రీకోర్టు వారు ఈ దావాను ది.01.12.2025 నుండి ది.08.01.2026కి వాయిదా వేసియున్నారు. సదరు దావాలో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల మీరు స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని ది.08.01.2026 తేది ఉదయం గం.10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట హాజరయ్యి మీకు గల అభ్యంతరములు తెలుపుకోనవలెను. లేనియెడల సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
మల్లుల శ్రీనివాసరావు, అడ్వకేట్,
భీమవరం భీమరం-534201, ప.గో.జిల్లా.
తేది.02.12.2025 సెల్: 9441170494